


www.vibharenews.com

# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 07-03-2023 సంపుటి : 04 సంచిక : 168 పేజీలు : 4 వెల : రూ 3-00


## 3 ప్రమాణ స్వీకారాలకు ప్రధాని హాజరు

న్యూఢిల్లీ, మార్చి 6, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడబోతున్న సంగతి తెలిసిందే. మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీ ఆధ్వర్యంలోనే కొత్త ప్రభుత్వాలు కొలువుదీరబోతున్నాయి. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వాల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవ్వబోతున్నారు. ఈ విషయాన్ని బీజేపీ వర్గాలు ధృవీకరించాయి. మోదీతోపాటు కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఇతర బీజేపీ సీనియర్ నేతలు ఈ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నేతల దగ్గరి నుంచి మోదీ సహా అతిథులకు ఆహ్వానాలు అందాయి. పలువురు నేతలు ఈ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. మంగళవారం మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరుగుతాయి. మంగళవారం ఉదయం 11.00 గంటలకు మేఘాలయ (షిల్లాంగ్)లో కోన్రాడ్ సంగ్మా సీఎంగా ప్రమాణ చేస్తారు. అనంతరం నాగాలాండ్‌లోని కోహిమాలో మధ్యాహ్నం 01.45 గంటలకు సీఎంగా నియిఫియు రియో ప్రమాణ స్వీకారం చేస్తారు. మరుసటి రోజు బుధవారం త్రిపురలో మాణిక్ సాహా సీఎంగా ప్రమాణం చేస్తారు. ఈ కార్యక్రమాలు అన్నింటికీ మోదీ హాజరవుతారు. ఈ మూడు రాష్ట్రాలకు సంబంధించి గత ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రాల్లో గెలుపు ద్వారా ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ తన పట్టు నిలుపుకోగలిగింది. కాంగ్రెస్ మాత్రం చతికిలపడింది.



## గుజరాత్‌లో లక్షన్నర మందికి ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం: మోదీ

అహ్మదాబాద్: గుజరాత్‌లో గత ఐదేళ్ల వ్యవధిలో లక్షన్నర మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. సోమవారం ఆయన గుజరాత్ రోజ్‌గార్ మేళాలో వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా భారత్ ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే లక్ష్యాన్ని చేరుకోగలమని చెప్పారు. గతేడాది ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలొ వివిధ రంగాల్లో పెరుగుతోన్న అవకాశాలను అందిపుచ్చుకొనేందుకు వీలుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించుకోవాల్సిన ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పారు. తన సొంతరాష్ట్రమైన గుజరాత్‌లో గత కొన్నేళ్లుగా ఎంప్లాయిమెంట్ ఎక్చేంజీల ద్వారా దాదాపు 18లక్షల మంది ఉద్యోగాలు పొందారన్నారు. గత ఐదేళ్లలోనే 1.5లక్షల మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విషయాన్ని వెల్లడించారు. గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 2500 మందికి పైగా యువతకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరే యువతకు ఈ సందర్భంగా ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేళాలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త విద్యా సంవత్సరం నుంచే విశాఖలో రాజధాని కార్యకలాపాలు: అమర్నాథ్




అమరావతి: రాజధాని అంశంలో ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి జగన్ కొద్ది రోజుల్లో విశాఖ వస్తారని..ఇక్కడి నుంచే పాలన ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాజధాని కార్యకలాపాలు కూడా మొదలవుతాయని అన్నారు. అందరూ అనుకున్న సమయానికంటే ముందే సీఎం విశాఖ వస్తారని ఇక్కడి నుంచే పాలన సాగిస్తారని చెప్పారు. గత కొన్ని నెలలుగా రాజధాని విషయంలో అధికార వైకాపా నేతలు వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. శాఖ నుంచే పాలన జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు కూడా చురుగ్గా సాగుతున్నాయని వివిధ సందర్భాల్లో పలువురు నేతలు తెలిపారు. తాజాగా విశాఖలో నిర్వహించిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో సీఎం జగన్ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగాయన్న ఆయన.. రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయని, భౌగోళికంగా పరిశ్రమలకు ఏపీ అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విశాఖ త్వరలో పరిపాలన రాజధాని కాబోతోందని, తాను కూడా విశాఖ నుంచే పాలన చేయబోతున్నానని ప్రకటించారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఈనెల ఆఖరుకు ఖాళీ అవుతున్న ఏడు ఎంఎల్ఏ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సంయుక్త కార్యదర్శి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా, శాసన మండలి సభ్యులు చల్లా భగీరథ్ రెడ్డి పదవీ కాలం గత నవంబరు 2వ తేదీతో పూర్తి కాగా, ప్రస్తుత సభ్యులు నారా లోకేశ్, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వరప్రసాద రావు, వరాహ వెంకట సూర్యనారాయణ రాజు పెనుమత్స, గంగుల ప్రభాకర్ రెడ్డిల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖాళీల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం గతనెల 27వతేదీన ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. దీంతో, సోమవారం ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రకటనను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఎంఎల్ఏ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికకు సంబంధించి ఫారమ్-1 ద్వారా ఎన్నికల ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు స్వయంగా లేదా వారి ప్రతిపాదకుడి ద్వారా అయినా వెలగపూడిలోని రాష్ట్ర శాసనసభా భవనంలో రిటర్నింగ్ అధికారి వద్ద లేదా సహాయ రిటర్నింగ్ అధికారి, శాసన మండలి ఉపకార్యదర్శికి వారి నామినేషన్లను సమర్పించవచ్చని సుబ్బారెడ్డి తెలిపారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. నామినేషన్ పత్రాలను పైన పేర్కొన్న స్థలం, సమయాల్లో పొందవచ్చని వివరించారు. ఈ నెల 14వతేదీన ఉదయం 11గంటలకు అసెంబ్లీ భవనంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 16వతేది మధ్యాహ్నం 3గంటల వరకూ నామినేష్ల ఉపసంహరణకు గడువు ఉంటుందన్నారు. ఆ గడువులోగా ఎవరైనా అభ్యర్థులు వారి నామినేష్లనను ఉపసంహరించుకోవచ్చునని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ నెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ అసెంబ్లీలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాల్లో రాజధాని బిల్లు...?

విజయవాడ, మార్చి 6, ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై క్లారిటీ వచ్చేసింది. మార్చి 14వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ కార్యదర్శి శుక్రవారం నోటిఫికేషన్ జారీచేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి సంబంధించి ఉభయ సభలనూ ఉద్దేశించి 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ ప్రసంగిస్తారు. ఇక శాసనమండలి సమావేశాలు కూడా మార్చి 14వ తేదీనే ప్రారంభం కానున్నాయి. ఇక కీలకమైన బడ్జెట్ ను మార్చి 17వ తేదీన ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 15వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చించడంతో పాటు సీఎం కూడా మాట్లాడే అకాశం ఉంది. ఈ తేదీలపై క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బీఏసీ (బిజినెస్ అడ్వైజరీ కమిటీ) సమావేశంలో సభ ఎన్నిరోజులు నిర్వహించాలి, ఏ అంశాలపై చర్చించాలనే అంశాలను నిర్ణయించనున్నారు. 14 నుంచి 24వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ ఎప్పుడు ప్రవేశపెట్టాలనే అంశాన్ని బీఏసీ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. నిజానికి ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తి అయిన తర్వాత అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని ఏపీ సర్కార్ యోచించింది. ఎన్నికలతో సంబంధం లేకుండా... సభను నిర్వహించేందుకు సిద్ధమైపోయింది. ఇదే కాకుండా మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జీ-20 సదస్సులు జరగనున్నాయి. వీటికంటే ముందే శాసనసభ సమావేశాలను కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అంటే 27వ తేదీలోపే ముగిసే అవకాశం ఉంటుంది. ఈ సమావేశాలు అత్యంత ఆసక్తిని రేపుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. తాను విశాఖకు షిఫ్ట్ అయిపోతానని.. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని సీఎం జగన్ కొద్దిరోజుల కిందట ప్రకటించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ వేదికగా జగన్... కీలక ప్రకటన చేసే అవకాశం ఉందన్న చర్చ జోరుగా జరుగుతోంది. మరోవైపు 3 రాజధానుల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నందున ఆ పరిణామాల ఆధారంగా ముఖ్యమంత్రి ప్రకటన ఉండే ఛాన్స్ కూడా ఉంటుంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత? మండలిలో వైసీపీ బలంగా భారీగా పెరగనుంది. ఇది కూడా అధికార పార్టీకీ కీలకం కానుంది. ఇదిలా ఉంటే.. విశాఖ వేదికగా జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో కూడా సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే విశాఖ పరిపాలను రాజధానిగా మారుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తాజా అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా మారాయి.



## లోకేశ్, పరిటాల కుటుంబంపై విమర్శలు.. అనంతలో తెదేపా-వైకాపా రాళ్లదాడి

అనంతపురం : అనంతపురంలో తెదేపా, వైకాపా వర్గాలు పరస్పరం రాళ్ల దాడికి పాల్పడ్డాయి. దీంతో పట్టణంలోని క్లాక్‌టవర్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెదేపా నేత పరిటాల శ్రీరామ్, ఆయన కుటుంబసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నందిగామకు చెందిన హరికృష్ణారెడ్డి సోషల్ మీడియాలో వీడియోలు పోస్టు చేయడమే ఈ వివాదానికి దారి తీసినట్టు తెలుస్తోంది. సోమవారం రాప్తాడు నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన హరికృష్ణారెడ్డి.. అసభ్య పదజాలంతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తర్వాత తాను అనంతపురం క్లాక్ టవర్ వద్దకు వస్తున్నట్టు సవాల్ విసురుతూ వీడియోలను పోస్ట చేశారు. ఇది చూసిన తెదేపా కార్యకర్తలు అనంతపురంలోని క్లాక్‌టవర్ వద్దకు వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు.. తెదేపా కార్యకర్తలను అరెస్టు చేశారు. అనంతరం హరికృష్ణ క్లాక్ టవర్ వద్దకు వచ్చి లోకేశ్‌ను పరిటాల సునీతను, శ్రీరామ్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న వైకాపా, తెదేపా వర్గాలు పరస్పరం రాళ్లతో దాడి చేసుకున్నాయి. ఈ దాడిలో ఓ తెదేపా కార్యకర్తతో పాటు కానిస్టేబుల్ రామాంజనేయుల తలకు గాయాలయ్యాయి.




## వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష

తాడేపల్లి: వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహిస్తున్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు,ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె నివాస్, ఆరోగ్యశ్రీ సీఈఓ ఎం ఎన్ హరీందిర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



## కంచుకోటలో కాదు.. మీ పార్టీ గెలవని చోట పోటీ చేయగలరా?: జగన్‌కు లోకేశ్ సవాల్

పీలేరు: ఏపీలో ప్రభుత్వ టెర్రరిజం నడుస్తోందని పారిశ్రామిక వేత్తలు చెప్పారని.. ప్రముఖ కంపెనీలు బైబై ఏపీ అంటున్నాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాలు నిల్.. గంజాయి ఫుల్ అన్నట్లు పరిస్థితి తయారైందని విమర్శించారు. పీలేరులో నిర్వహించిన మీడియా సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. ఇప్పటికే ఒప్పందాలు జరిగిన కంపెనీలతో మళ్లీ ఎంవోయూలు కుదుర్చుకుని యువతను వైకాపా ప్రభుత్వం మోసం చేస్తోందని లోకేశ్ ఆరోపించారు. దావోస్ ఒప్పందాలను మళ్లీ విశాఖలోని గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో చేసుకున్నట్లు చూపించారని ఆక్షేపించారు. విశాఖపట్నంలో జరిగింది గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ కాదని.. లోకల్ ఫేక్ సమ్మిట్ అని ఆయన ఎద్దేవా చేశారు. వైకాపా పాలనలో పీపీఏలు రద్దు చేయడంతో పాటు రాష్ట్రం నుంచి పరిశ్రమలను తరిమేశారన్నారు. జగన్ సీఎం అయ్యాక బాగుపడింది భారతి సిమెంట్ పరిశ్రమ మాత్రమేనని ఆరోపించారు. తెదేపా పాలనలో తెలంగాణ కంటే ఏపీకి ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. కంచుకోటలో గెలిచి గొప్పలు చెప్పడం కాదని.. వైకాపా గెలవని చోట పోటీ చేసి గెలిచే సత్తా జగన్‌కు ఉందా? అని లోకేశ్ సవాల్ విసిరారు. తెదేపాకు గతంలో ఏమాత్రం పట్టులేని మంగళగిరిలో గెలిచి కంచుకోటగా మారుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పరిశ్రమల ముందు సెల్ఫీ దిగి చూపిస్తున్నానని.. మీరు తీసుకొచ్చిన ఒక్క పరిశ్రమ ముందు అయినా సెల్ఫీ దిగి చూపించగలరా? అని జగన్‌కు ఛాలెంజ్ విసిరితే ఆయన స్వీకరించలేదని చెప్పారు.



# సంపాదకీయం

మంగళవారం 07-03-2023

## ఆందోళనకల్గిస్తున్న హార్ట్ ఎటాక్స్

దేశంలో గుండెపోటుతో చనిపోయే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వయసుతో సంబంధం లేకుండా చిన్న వయసులోనే చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఏదో ఒక పని చేస్తూ ఒక్కసారిగా కార్డియాక్ అరెస్ట్ తో కుప్పకూలుతున్న ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాయామం చేస్తూ ఒకరు, డ్యాన్స్ చేస్తూ మరొకరు, కూర్చున్న వారు కూర్చున్నట్లే క్షణాల్లో ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. పట్టరాని ఆనందం వచ్చినా, భయాందోళనకు గురైనా గుండె కొట్టుకునే వేగం పెరగడం సర్వ సాధారణం. కానీ, ఏ కారణం లేకుండానే కొన్ని సెకన్ల పాటు గుండె వేగంగా కొట్టుకోవడం, తరుచూ అలా జరగడం గుండెపోటు లక్షణంగా చెబుతున్నారు డాక్టర్లు. కరోనా మహమ్మారి తర్వాత గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోందన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ మరణాలకు కరోనాయే కారణం అని చెప్పే ఆధారాలేవీ లేవని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే, కోవిడ్ తర్వాత కొన్ని వారాల పాటు దాని ప్రభావం ఆరోగ్యంపై ఉంటుందని, కోవిడ్ 19 వల్ల శ్వాసకోశ వ్యాధులతో పాటు గుండెపోటు లాంటి ముప్పు కూడా పెరుగుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇటీవల తరచూ గుండెపోటు కారణంగా వయసుతో నిమిత్తం లేకుండా మరణాలు చూస్తున్నాం. ఆరోగ్యంగా కనిపించిన వ్యక్తులు సైతం గుండెపోటు బారిన పడి తనువు చాలిస్తున్నారు. నిర్మల్‌లో డ్యాన్స్ చేస్తూ యువకుడు, హైదరాబాద్‌లో జిమ్ చేస్తూ ఓ కానిస్టేబుల్, నిన్న షటిల్ ఆడుతూ సికింద్రాబాద్‌లో ఓ వ్యక్తి చనిపోయారు. వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. రోజూ 11 నిమిషాలు లేదా వారానికి 75 నిమిషాలు వేగంగా నడిస్తే గుండెజబ్బు, పక్షవాతంతో పాటు పలు క్యాన్సర్ల ముప్పును తగ్గించుకోవచ్చని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం అధ్యయనంలో తేలింది. యూకేకు చెందిన జాతీయ ఆరోగ్య సేవ సూచించిన మేరకు శారీరక శ్రమలో కనీసం సగం చేసినా.. ప్రతి పది అకాల మరణాల్లో ఒక దాన్ని నివారించవచ్చని బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనంలో పరిశోధకులు తేల్చారు. పెద్దలు వారంలో కనీసం 150 నిమిషాలు ఓ మోస్తరు నుంచి తీవ్రస్థాయి వరకు లేదా 75 నిమిషాలు అత్యంత తీవ్ర స్థాయి శారీరక శ్రమ చేయాలని ఎన్‌హెచ్ఎస్ సిఫారసు చేసింది. అసలేమీ చేయకపోవడం కన్నా ఎంతో కొంత శ్రమ వల్ల మేలు కలుగుతుందని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో వైద్య పరిశోధన మండలి విభాగానికి చెందిన డాక్టర్ సోరెన్ బ్రేజ్ పేర్కొన్నారు. వర్సిటీ జరిపిన అధ్యయనంలో వారానికి 75 నిమిషాల ఓ మోస్తరు శారీరక శ్రమ గుండె వ్యాధుల ముప్పును 17 శాతం, క్యాన్సర్ల ముప్పును 7 శాతం తగ్గిస్తుందని తేలింది. ఇటీవలి కాలంలో హార్ట్ ఎటాక్ బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మరీ ముఖ్యంగా తక్కువ వయసున్న వారిలోనూ గుండెపోటుతో మరణిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ అనుకోకుండా వచ్చినా.. దానికి తాలుకూ లక్షణాలు మాత్రం ముందు నుంచే మనకు హెచ్చరిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఎడమ చేయి వైపు లేదా రెండు చేతుల్లో నొప్పి.. ఛాతిలో ఆందోళనకరంగా ఉన్నా, వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి. కింది దవడ, మెడ, జీర్ణాశయం భాగంలో నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపించినా.. వెంటనే గుండె సంబంధిత వైద్యుడ్ని సంప్రదించిన పరీక్షలు చేయించుకోవడం మంచిది. శరీరంలో తీవ్రమైన అలసట వస్తుంది. ఏ పని చేసినా.. ఆయసం రావడం వల్ల గుండెపోటుకు ముందు వచ్చే లక్షణం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపించినా ఛాతి పట్టేసినట్లు ఉన్నా.. వైద్యుడ్ని సంప్రదించాలి. ఛాతిలో విపరీతమైన నొప్పి ఉంటే ఆసిడిటిగా భావించి చాలా మంది లైట్ తీసుకుంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. ఈ లక్షణాల్లో ఏవీ కనిపించినా అశ్రద్ధగా ఉండొద్దని గుండె సంబంధిత నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తే తగిన చికిత్స ద్వారా వెంటనే నయం చేయవచ్చని సూచిస్తున్నారు. కాబట్టి ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించి, సంబంధిత పరీక్షలను చేయించుకోవడం ఉత్తమం అని గ్రహించాలి.

## కృష్ణాలో పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు

విజయవాడ, మార్చి 6,కిడ్నీ సంబంధిత వ్యాధులు అంటే ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా గుర్తుకొచ్చేది. అయితే ఈ లిస్ట్ లో మరో జిల్లా చేరింది.. ఆ జిల్లాలో తెలుగురాష్ట్రాలకు జీవ నదిలో ఒకటైన కృష్ణా నది ప్రవర్తిస్తోంది.. అయినప్పటికీ సరైన తాగు నీరు దొరకక.. ఎక్కువ మంది అపరిశుభ్రమైన నీరు తాగి.. కిడ్నీ వ్యాధుల బారినపడుతున్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో జిల్లా వాసులు కృష్ణానది తమ ఊళ్ళ పక్కన ఉన్నప్పటికీ తమకు మంచినీరు అందక ఈ రకంగా కిడ్నీలు పాడై ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ఏరియాలా ఇపుడు కృష్ణా జిల్లోని అనేక ప్రాంతంలోనూ కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నవారు పెరిగిపోతున్నారు. కృష్ణ జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని ప్రజలు కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారు. ఇప్పటికే ఈ వ్యాధిబారిన పడి అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. వందలాది మంది చికిత్స తీసుకుంటున్నారు. జిల్లాలోని ఎ.కొండూరు మండలంలో అనేక గ్రామాల్లో కిడ్నీ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. చైతన్యనగర్, దీప్లానగర్, చీమలపాడు, పెద్దతండా, మాన్‌సింగ్ తండా, రేపూడితండా, కంభంపాడు, లక్ష్మీపురం వంటి అనేక గ్రామాల్లోని గ్రామస్థుల్లో వందల కొద్దీ కిడ్నీ వ్యాధిబారిన పడుతున్నారు. ఈ వ్యాధిబారిన పడినవారు చికిత్స కోసం వేలకు వేలు ఖర్చు పెడుతున్నారు. ఇప్పటికే చాలా మంది డయాలసిస్ చేయించుకొంటేగానీ జీవించలేని స్టేజ్ కు వచ్చారని తెలుస్తోంది. అయితే కొంతమంది కిడ్నీ బాధితులు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉండగా ఆర్థిక పరిస్థితి సహకరించక.. దేవుడి మీద భారం వేసి కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల లెక్కల ప్రకారం.. ఎ.కొండూరు మండలంలో 20మంది ప్రస్తుతం డయాలసిస్ చేయించుకుంటున్నారు. అయితే డయాలసిస్ చేయించుకున్న వారు సైతం మృతి చెందుతున్నారు. దీంతో చాలా మంది గ్రామస్థులు తమ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యులను రక్షించుకోవడం కోసం ఉన్న ఆస్తులను సైతం అమ్మకాన్ని పెడుతున్నారు. నెలల తరబడి చికిత్సనందిస్తున్నారు. తమ ఆర్థిక పరిస్థితికి మించి ఖర్చు పెడుతున్నారు. తమ ఇంట్లో సభ్యులను కాపాడుకోవడం కోసం ఎంత చికిత్స ఇప్పిస్తున్నా ప్రాణాలు దక్కించుకోలేక పోతున్నామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీమలపాడు, దీప్లానగర్ తండాలోని పలువురు కిడ్నీ వ్యాధిబారిన పడుతున్నారు. బాధితులకు చికిత్సను అందించడం కోసం బాధిత కుటుంబాలు అప్పు చేసి మరీ లక్షలు ఖర్చు చేశారు.

డయాలిసిస్ చేయించుకుంటూనే ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆ కుటుంబ సభ్యులకు అప్పులు మిగిలాయి. మరోవైపు కిడ్నీ బాధితులు తమను ప్రభుతం ఆదుకోవాలని.. చికిత్సనందించాలని కోరుతున్నారు. కనీసం తమకు ప్రభుత్వం ఫించను అయినా ఇప్పించమని ఇప్పటికే చాలామంది అధికారులను అడిగామని.. తమ సమస్యను పలువురు నేతలకు విన్నవించుకున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలా ఈ మండలంలోని వారు కిడ్నీ వ్యాధుల బారిన పడడానికి కారణం.. ఇక్కడ ఉన్న గ్రామాల్లోని తాగునీటిలో ఫ్లోరైడ్, సిలికాన్ అధికంగా ఉండడమే అని అధికారులు ఎప్పుడో గుర్తించారు.. పరిష్కారంగా పరిశుభ్రమైన తాగునీటి అందించేలా కృష్ణానది నీటిని ఇక్కడకు తీసుకుని రావాలని.. ఇప్పటికే పైప్ లైన్స్ కూడా ఏర్పాటు ప్రతిపాదన కూడా చేశారు. అయినప్పటికీ ఎటువంటి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అక్కరకు రాని నరేగా యధావిధిగా సాగుతున్న వలసలు

కర్నూలు, మార్చి 6, ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 8 లక్షల జాబ్ కార్డులున్నాయి. అందులో 18 లక్షల మందికి పైగా ఉపాధి కూలీలున్నారు. వీరంతా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చింది. అయితే ఈ చట్టం పాలకుల పుణ్యమా అని ఆశించిన స్థాయిలో అమలు కావడంలేదు. కరువు మండలాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో పనులు కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో ప్రతి ఏడాది వలసల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రతి జిల్లాలో లక్ష మందికి ఉపాధి పనులు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశించింది. అందులో నంద్యాలకు లక్ష, కర్నూలు జిల్లాకు లక్ష మందికి చొప్పున ఉపాధి కల్పించాల్సి ఉంది. అయితే పనులు ప్రారంభించి రెండు నెలలు అవుతున్నా నేటికీ 43 వేలు మించి కూలీలకు పనులు కల్పించలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మంది కూలీలు కుటుంబాలతో సహా పక్క జిల్లాలైన గుంటూరు, ప్రకాశం ప్రాంతాల్లోని దోర్నాల, చిన్న గుమ్మడిపాడు, కుంట, మార్కాపురం, చిన్న గుడిపాడు, గోతంపల్లె, పెద్ద గుడిపాడు, రేమిడిచర్ల, రేగుమాన్ పల్లె వంటి ప్రాంతాలకు మిరపకాయలు తెంచేందుకు వెళ్లారు. వలసల నివారణ కోసం ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. వివిధ కారణాలు చూపి కూలీలకు పనులు కల్పించడంలేదు. ప్రభుత్వం ఒకవైపు పెట్టబడులను ఆకర్శిస్తున్నామంటూగొప్పలు చెప్పకోవడం తప్ప క్షేత్రస్థాయిలో వలసల నివారణ, ఉపాధి అవకాశాలు కల్పించకడం లేదు. ఉపాధి పనుల ప్రారంభ సమయంలో ఒకే ఇంటికి చెందిన ఐదుగురు, ఆరుగురు మందికి కలిసి ఒకే జాబ్ కార్డు ఉంది. నిబంధనల ప్రకారం జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ వంద రోజుల పని దినాలు కల్పించాల్సి ఉంది. జాబ్ కార్డులో ఐదుగురుంటే ఒక్కొక్కరికి కేవలం 20 రోజుల పని దినాలు మాత్రమే వస్తున్నాయి. కుటుంబాలు వేరైనా నేటికీ జాబ్ కార్డులు వేరు చేసి ఇవ్వకుండా అధికారులు వివిధ సాకులు చెప్పి తప్పించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వేసవి ప్రారంభంలో కూలీలకు కల్పించే ఉపాధి పనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అలవెన్సులు కల్పించేది. ఎండల తీవ్రత కారణంగా ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో 30 శాతం, జూన్ లో 20 శాతం అలవెన్సలు కల్పించేది. రోజుకు రూ.257ల చొప్పున ప్రభుత్వం కూలి ఇస్తుంది. అందులో 20 నుంచి 30 శాతం పోనూ రోజుకు రూ.180 పని మాత్రమే గిట్టుతుంది. ప్రధాని మోడీ ఈ అలవెన్సులు కట్ చేయడంతోజిల్లాలో ప్రతి ఒక్కరికీ పనులు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే వలసలు వెళ్లిన వారికి సమాచారం చేరవేశాం. అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాం. కూలీల సంఖ్యను పెంచేందుకు మరింత కసరత్తు చేస్తున్నాం. చాలా మందికి ఒకే జాబ్ కార్డు ఉండడం వల్ల పని దినాలు తక్కువగా వస్తున్నాయి. వారందరిని దృష్టిలో ఉంచుకుని ఆధార్, రేషన్ కార్డులు ప్రత్యేకంగా ఉంటే వారికి కొత్త జాబ్ కార్డులిచ్చేలా ప్రయత్నం చేస్తున్నామంటున్నారు ప్రాజెక్ట్ డైరక్టర్

## ఆగమాగం..ఆగమాగం...అన్నవరం



కాకినాడ, మార్చి 4, ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపలా కాస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన భద్రతా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని పర్యవసానం ఇప్పుడు కాకపోయినా ముందు ముందు తెలియక తప్పదని పలువురు అంటున్నారు. ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన అన్నవరం సత్యదేవుని సన్నిధిలో జరుగుతున్న ఈ వ్యవహారంపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోట్లాది రూపాయలు విలువచేసే స్వామి వారి బంగారు ఆభరణాలు, వజ్ర వైఢూర్యాలను కేవలం భద్రత సిబ్బంది బాధ్యతకే వదిలేసి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని అభియోగాలు ఉన్నాయి. దేవస్థానంలో ఎస్పీఎఫ్, దేవస్థానం, పోలీస్ హోంగార్డులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు వెరసి సుమారు వంద మందికి పైగా ఆలయ పరిరక్షణ కోసం కాపలా కాస్తున్నారు. వీరిలో కొంతమంది గార్డులు ఆలయంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలలో తప్ప మిగతా చోట్ల విధులు నిర్వహించిన దాఖలాలు లేవు. అధికారుల సిఫార్సులతో ఏళ్ల తరబడి ఒకే చోట తిష్ట వేసుకుని కూర్చుంటున్నారని పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా అంతరాలయంలో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది విధులపై నిర్లక్ష్యంగా ఉంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన ఆలయంలోకి ప్రవేశించే భక్తులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి వెంట తీసుకొచ్చే బ్యాగులను తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. అయితే, సెల్ ఫోన్లలో చిట్ చాట్ చేస్తూ కాలం గడుపుతున్నారు. దేవస్థానం సెక్యూరిటీ గార్డులు కొంతమంది తూర్పు రాజగోపురం, ప్రధానాలయం, 1500 వ్రతాలు తదితర ప్రదేశాలలో తప్ప మిగతా చోట్ల పనిచేసినట్లు రికార్డులలో ఎక్కడా లేదని తెలుస్తుంది. భద్రత కోసం కాకుండా కేవలం ఆధిపత్యం కోసమే కొంతమంది గార్డులు అయా ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా లక్షల్లో జీతాలు చెల్లిస్తున్న దేవస్థానం అధికార యంత్రాంగం వీరి విధులపై ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదు. దేవదాయ శాఖ నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని ఎస్పీఎఫ్ సిబ్బంది అంతరాలయం వెలుపల మాత్రమే గస్తీ నిర్వహించాల్సి ఉంది. కానీ ఇక్కడి అధికారుల ఉదాసీనత కారణంగా ఎస్పీఎఫ్ సిబ్బంది అంతరాలయంలోకి ప్రవేశించే భక్తుల దర్శనం టికెట్లను ఇవ్వడం, దేవస్థాన సిబ్బందితో కబుర్లు చెప్పుకోవడం వంటివి నిరంతరం కనిపిస్తూనే ఉంటుంది. నిరంతరం సీసీ కెమేరాలు ఉన్నప్పటికీ అధికారులు వాటిని గమనించకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

## పాపం..మంత్రి ధర్మాన

శ్రీకాకుళం, మార్చి 6, మంత్రి ధర్మాన లెక్క తప్పుతోందా? ఒకప్పుడు ప్రత్యర్థులపై తన మాటల తూటాలతో విరుచుకుపడేవారు మంత్రి ధర్మాన ప్రసాదరావు. ఇప్పుడు సొంత పార్టీ నేతలపైనే చిందులు తొక్కుతున్నారు ఈ అమాత్యుల వారు. ప్రస్తుతం మంత్రి సొంత జిల్లా శ్రీకాకుళంలో.. అందులోనూ అధికారపార్టీ వైసీపీ వర్గాల్లో వినిపిస్తున్న ప్రశ్నలు ఇవి. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల తరుణంలో మంత్రి ధర్మానలో మరో కోణం కనిపిస్తోంది. లాజిక్ మిస్ అవుతున్నారో ఏమో.. ఆయన మాటలు పార్టీలో మిస్‌ఫైర్ అవుతున్నాయనే టాక్ నడుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నేతలు ఎలాంటి వ్యూహాన్ని అమలు చేయాలో ఓ సీనియర్ నాయకుడి హోదాలో ధర్మాన చెప్పడంలో తప్పు లేదు. దిశానిర్దేశం చేయొచ్చు. కానీ.. సూచనలు మానేసి వార్నింగ్‌లు ఇస్తున్నారట ధర్మాన. ముఖ్యంగా వైసీపీకి చెందిన ఎంపిటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మాన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చగా మారాయి. ప్రతి 50 మందికి ఒక ప్రతినిధి ఉన్నారు. అంతా గమనిస్తున్నానని మంత్రి చెప్పడంతో ఆ కామెంట్స్ చేయడానికి దారి తీసిన పరిస్థితులు ప్రస్తుతం చర్చగా మారిపోయాయి. శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావును వైసీపీ ఎంపిక చేయడం వెనుక మంత్రి ధర్మాన ప్రసాదరావు పాత్ర ఉందని చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఈ సీటును వైసీపీలోని తూర్పుకాపు సామాజికవర్గం నేతలు ఆశించినా.. కొత్త సమీకరణాలు.. సరికొత్త లెక్కలు పార్టీ అధిష్ఠానానికి చెప్పి నర్తు అభ్యర్థిత్వానికి ఓకే చేయించుకొచ్చారట ధర్మాన. సరే.. నర్తు రామారావును ఫైనల్ చేస్తున్నాం.. ఆయన్ని ఏకగ్రీవంగా గెలిపించే బాధ్యత కూడా మీరే తీసుకోవాలని మంత్రి ధర్మానకు అధిష్ఠానం చెప్పేసిందట. అంతా అనుకున్నట్టే జరుగుతుందని భావించిన అమాత్యుల వారికి.. నామినేషన్ల దాఖలు తర్వాత సీన్ మారిపోవడంతో దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయ్యిందట. నామినేషన్ల ఉపసంహరణకు రెబల్ అభ్యర్థులు అంగీకరించకపోవడం.. ఇప్పుడు పోలింగ్ అనివార్యం కావడంతో వైసీపీ అధిష్ఠానం కూడా సీరియస్ అయినట్టు సమాచారం. నాయకుల రాజకీయ చాణక్యం ఎన్నికల సమయంలోనే బయట పడుతుంది. గెలవాలి అనుకున్నప్పుడు చతురంగ బలాలను ఫీల్డ్‌లోకి దించుతారు. ఏకగ్రీవం చేయాలంటే అందుకు తగ్గట్టుగా వ్యూహ రచన చేస్తారు. సిక్కోలు ఎమ్మెల్సీ సీటు విషయంలో మంత్రి ధర్మాన లెక్కలు తప్పాయో ఏమో.. పోలింగ్ అనివార్యమైంది. దీంతో అటు అధిష్ఠానానికి సమాధానం చెప్పుకోలేక.. ఇటు గెలుపు వ్యూహాలపై పట్టు సాధించేందుకు ఒత్తిడికి లోనై మాట తూలుతున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. గతంలో ధర్మానను ఈ విధంగా చూడలేదని.. అనేవాళ్లు జిల్లాలో కనిపిస్తున్నారు.

## జోరుగా కల్తీ నూనె దందా



ఏలూరు, మార్చి 6, వంట నూనెల కల్తీ వ్యాపారం జోరుగా సాగుతుంది. పలు కంపెనీల బ్రాండ్‌లను వినియోగిస్తూ కల్తీలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పల్లెల నుంచి వస్తున్న ప్రజలకు తక్కువ ధరలకు ఆశ చూపించి నాణ్యతలేని వంట నూనెలను విక్రయిస్తున్నారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం లలో 31 పైగా వంటనూనెల వ్యాపార సముదాయాలు ఈ దందాకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కాకినాడ నుంచి వివిధ రకాల కంపెనీల నూనెను డ్రమ్ముల్లో జిల్లాకు జంగారెడ్డిగూడెం, చింతలపూడి మండలాల వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. పల్లి నూనె, సన్‌ఫ్లవర్ ఆయిల్, ఇతర తక్కువ ధరలకు లభించే నూనె డ్రమ్ములు హోల్ సేల్ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. సగం వేరు శనగ నూనెలో నాసిరకం నూనెను కలిపి మరో సారి మిల్లులో పోస్తారు. ఆ తరువాత బ్రాండ్ స్టిక్కర్లు అంటించి క్యాన్లలో ప్యాక్ చేస్తారు. అలాగే, లీటర్, అర లీటర్ ప్యాకెట్లు తయారు చేసి జంగారెడ్డిగూడెం, చింతలపూడిలలోని కిరాణా దుకాణాలకు సదరు వ్యాపారులు సరఫరా చేస్తున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో మార్కెట్, శ్రీనివాసపురం రోడ్డులో కల్తీ నూనెలను విక్రయిస్తూ అమ్మకందారులు జేబులో నింపుకుంటున్నారు. నాణ్యత ప్రమాణాల శాఖ ఉన్నప్పటికీ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఆయిల్ మిల్లుల వ్యాపారులు, హోల్ సేల్‌గా ఆయిల్ తెచ్చి ఇక్కడే ప్యా క్ చేసి విక్రయాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యాపారంలో ఆరితేరిన కొంతమంది రూ.కోట్లకు పడగలెత్తారు.

## అడ్డు అదుపు లేకుండా ఇసుక అక్రమాలు

కాకినాడ, మార్చి 6, ఇసుక ఎప్పుడూ డిమాండ్ వున్న వస్తువు. కొంతమంది నేతలు ఇసుక నుంచి కూడా కరెన్సీ పిండేస్తారు. తూర్పు గోదావరిలో ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. సబ్ కాంట్రాక్ట్ లు పేరుతో దోచేస్తున్నారు. అనుమతి లేకుండా కొన్ని చోట్ల, నిబంధనలకు విరుద్ధంగా ఇంకొన్నిచోట్ల అడ్డంగా తవ్వేస్తున్నారు. జిల్లాలో ఇసుకాసురులు చెలరేగిపోతున్నారు. కొన్ని చోట్ల అధికార పార్టీ ఛోటా నేతలు.. సబ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అందినకాడికి తవ్వుకుపోతున్నారని ఆరోపిస్తున్నారు. బోట్స్‌మన్ సొసైటీలైనా, ఓపెన్ ర్యాంపులైనా? వెనక రాజకీయ నాయకుల హస్తం ఉంటోంది. లారీకి 500 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే అనుచరులు కొన్ని ర్యాంపుల్లో చక్రం తిప్పుతుంటే,ది జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలు వెనుక ఉండి కథ నడిపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతి లేకపోయినా? గోదావరి తీరంలో ఇప్పుడు ఎక్కడ చూసినా పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జరిగిపోతున్నాయి. రాజమండ్రి రూరల్ వెంకటనగరంలోని పట్టా భూముల్లో ఇష్టానుసారం తవ్వేస్తున్నారు. గోదావరి లంక భూముల్లో ఎక్కడ చూసినా ఇసుకాసురులు పెట్టిన గోతులే కనిపిస్తాయి. ఇక సీతానగరం మండలం కాటవరం, వంగలపూడిలో అక్రమాలకు అంతే లేదు. అటు కోనసీమలోనూ.. ఇటు అఖండ గోదావరిలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. కోనసీమలో పలు ర్యాంపులకు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు అనుమతి ఇవ్వలేదు. అయినా అక్రమంగా తవ్వేస్తున్నారు. కోనసీమలోని కొన్ని మండలాల్లో అనుమతి లేకుండానే తవ్వుకుపోతున్నారు. లారీ నెంబర్లతో గోల్‌మాల్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇటు వెంకటనగరం నుంచి కాతేరు వరకూ ఉన్న ఏటిగట్టు ఇప్పటికే ధ్వంసం అయింది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తూర్పుగోదారివరిలో జరుగుతున్న ఇసుక అక్రమాలపై దర్యాప్తు జరిపితే చాలా పెద్ద తలకాయలే పేర్లు బయటకు వస్తాయని అంటున్నారు స్థానికులు.

## వేసవిలో నీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

కడప, మార్చి 4, కడప జిల్లాలోని నల్లమల, లంకమల, శేషాచలం అడవులే ఆవాసాలుగా సంచరించే జంతువులకు రక్షణకు అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. దీనికి ప్రజల నుంచీ సహకారం కోరుతోంది. మండువేసవిలో సైతం తాగునీటికి ఇబ్బందులు ఎదురుకాకుండా సాసర్ పాట్లు ద్వారా నీటి సౌకర్యం, అగ్నికీర్లకు అవి ఆహుతి కాకుండా ఫైర్ లైన్ లు ఏర్పాటు చేయడం లాంటి అనేక కార్యక్రమాలను అటవీ శాఖ చేపడుతోంది. ఉమ్మడి కడప జిల్లాలో 4.59 లక్షలు హెక్టార్లు అటవీ విస్తీర్ణం ఉంది. అందులో 3.15 లక్షల హెక్టార్లు ఎర్రచందనం. ఇక్కడ శేషాచలం, నలమల, లంకమల తదితర అటవీ ప్రాంతాలు ఉన్నాయి. వన్య ప్రాణులు రక్షణ చర్యల్లో భాగంగా జంతు ప్రేమికులతోపాటు మంచి నడవడిక వున్న వారిని అటవీశాఖ ఇన్ ఫార్మర్ గా నియమించుకుంది. వీరితోపాటు అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో అటవీశాఖ నియమించుకున్న ఇన్ ఫార్మర్లకు, గ్రామ ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై అవగాహన కల్పిస్తోంది. అటవీశాఖకు సంబంధించి డీఎఫ్ వో, ఎఫ్ఆర్ వో, అటవీ సిబ్బందికి సంబంధించి ఫోన్ నంబర్లను గ్రామాల్లోని గోడలపై రాయించారు. ఎవరైనా వేటగాళ్లు దాడులు నిర్వహిస్తే ఇన్ ఫార్మర్ల ద్వారా వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తున్నారు. రిజర్వు ఫారెస్ట్ లో బావులు, నీటి కుంటలు, చెలమల్లో పూడికలు తీయడం, వాటర్ సోర్స్ అభివృద్ధి చేయడం లాంటి చర్యలు తీసుకుంటున్నారు. వన్యప్రాణుల రోడ్డు దాటే ప్రాంతాల్లో ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే అటవీ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుంటారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం కళాజాత ద్వారా ప్రదర్శనలు ఇప్పించి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. వన్య ప్రాణులకు తాగు నీరు దొరక్కపోతే రాళ్లు నాకడం, చెట్ల కొమ్మలు, బెరడు నాకడం ద్వారా నోటికి ముళ్లు గుచ్చుకుంటాయి. నాలుక, నోటి భాగాలు చీలి గాయపడుతూ అనారోగ్యానికి గురవుతుంటాయి. వీటి నివారణ కోసం ఉప్పుగడ్డలు ఏర్పాటు చేశారు. ఒక్కో ఫారెస్ట్ రేంజ్ పరిధిలో కేజీ బరువున్న 500 నుండి 1000 ఉప్పు గడ్డలు ఏర్పాటు చేస్తారు. మంచినీటి కోసం ఒక్కో ట్యాంకర్ నీటిని 4, 5 సాసర్ పిట్స్ లలో నింపుతారు. ప్రతి రేంజ్ పరిధిలో 50 నుండి 60 సాసర్ పిట్స్ ఉంటాయి. నెలలో 3,4 సార్లు ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకొస్తారు. వన్యప్రాణులు అగ్నిప్రమాదాల బారిన పడకుండా నేషనల్ బయోడైవర్స్ స్కీం, కంపా, రెడ్ శ్యాండిల్ ప్రొటెక్షన్ పథకం నిధుల ద్వారా ఫైర్ లైన్స్ ఏర్పాటు చేశారు. ఒక్కొక్క రేంజ్ పరిధిలో 150 నుంచి 200 కిలోమీటర్లు ఈ ఫైర్ లైన్స్ ఉంటాయి. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

## చంద్రబాబుపై సోము కంప్లయింట్

# అంతా ఆయనే చేస్తున్నారు...

రాజమండ్రి, మార్చి 6,పార్టీ నుంచి వెళ్లిపోతున్న వాళ్లంతా ఆయనవైపే వేలెత్తి చూపిస్తున్నారు. ఆయనే కారణమని దుమ్మెత్తి పోస్తున్నారు. ఆయన మాత్రం.. దీనికంతటికీ ఇంకో ఆయన కారణమని ఉత్తరాలు రాస్తున్నారట. నేరం నాది కాదు.. ఆయనదే.. తప్పు నాది కాదు.. కుట్ర అంతా ఆ ఆయనదే? అని చెబుతున్నారట. తప్పించుకోవడానికి చెప్పారా? తప్పు ఆయన మీద తోసేయడానికి చేస్తున్నారో ఏమో.. వ్యవహారం మాత్రం రంజుగా ఉంది.ఏపీ బీజేపీ నుంచి నాయకులు వెళ్లిపోతుంటే.. మౌనంగా ఉన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు.. కామ్‌గా ఢిల్లీ పెద్దలకు లేఖలు రాస్తున్నారట. ఆ లేఖల్లో వీర్రాజు ప్రస్తావిస్తున్న అంశాలే ప్రస్తుతం కాషాయ శిబిరంలో వేడి రాజేస్తున్నాయి. బీజేపీని వీడి నేతలు వెళ్లిపోవడానికి.. బీజేపీ ఇరకాటంలో పడటానికి టీడీపీ అధినేత చంద్రబాబే కారణమని తేల్చేశారట. లేఖలో చంద్రబాబు గురించి వీర్రాజు ప్రస్తావించారని తెలిసి బీజేపీ వర్గాల్లో హాట్ హాట్ చర్చ సాగుతోంది.బీజేపీకి గుడ్‌బై చెప్పిన కన్నా లక్ష్మీనారాయణ.. ఇతర నేతలు.. వీర్రాజు వల్లే వెళ్లిపోతున్నట్టు ఓపెన్‌గానే చెప్పారు. ఎన్నడూ లేని విధంగా కొందరు నాయకులు ఏకంగా ఢిల్లీ వెళ్లి వీర్రాజుపై ఫిర్యాదు చేసి వస్తున్నారు. ఈ పరిణామలతో మొదటికే మోసం వస్తుందని అనుకున్నారో ఏమో.. వీర్రాజు పార్టీ పెద్దలకు లేఖ రాసినట్టు చర్చ జరుగుతోంది. అయితే ఆ లేఖలో చంద్రబాబును బూచిగా చూపించారనే ప్రచారం నడుస్తోంది. ఏపీలో బీజేపీ ఎదగకపోవడానికి.. కన్నా వంటి లీడర్స్ బీజేపీని వీడి వెళ్లిపోవడానికి.. ఇలా అన్నింటికీ చంద్రబాబే కారణమని వీర్రాజు ఆ లేఖలో తేల్చేశారట. చంద్రబాబు జోక్యంతో తమ ప్లాన్ అంతా చెడిపోతున్నట్టు లేఖలో ఆవేదన




వ్యక్తం చేశారట వీర్రాజు.బీజేపీ కూటమిని వీడి చంద్రబాబు వెళ్లిన తర్వాత ఆయనపై ఢిల్లీ పార్టీ పెద్దలు గుర్రుగా ఉన్నారు. చంద్రబాబుకు డోర్స్‌కు క్లోజ్ అయినట్టు పలుమార్లు చెప్పారు. ఎలాగూ చంద్రబాబుపై ఢిల్లీ బీజేపీ పెద్దలు ఓ ఓపీనియన్‌తో ఉన్నారని అనుకున్నారో ఏమో.. ఏపీ బీజేపీలో జరుగుతున్న పరిణామాలకు కూడా టీడీపీ అధినేతే కారణమని వీర్రాజు చెప్పినట్టు సమాచారం. ఈ ఎత్తుగడ వీర్రాజుకు పార్టీలో ఏ మేరకు మైలేజ్ తీసుకొస్తుందో ఏమో.. చంద్రబాబును మరోసారి ఈ విధంగా టార్గెట్ చేయడం కాషాయ శిబిరంలో ఆసక్తి కలిగిస్తోంది. కన్నా వంటి నేతలు బీజేపీని వీడి వెళ్లడానికి కూడా బాబే కారణమని వీర్రాజు ముక్తాయించడంతో విస్మయం వ్యక్తం చేస్తున్నారట పార్టీ నాయకులు.బీజేపీని వీడి వెళ్లే నేతలు.. ఏదో ఒక కారణం చూపించాలి కాబట్టి.. బట్ట కాల్చి తనపై వేస్తున్నారనేది వీర్రాజు వాదనగా ఉందట. ఇది కూడా చంద్రబాబు వ్యూహంలో భాగమేనని ఆయన అభిప్రాయమట. ఏపీలో బీజేపీ ఎదిగితే టీడీపీ కష్టమని.. అందుకే ఆ ఛాన్స్ ఇవ్వకుండా బీజేపీపై చంద్రబాబు కుట్ర చేస్తున్నారని అధిష్ఠానానికి వీర్రాజు చెప్పారట. కన్నా తరహాలో బీజేపీని వీడి టీడీపీలో వెళ్లే ఆలోచనలో మరికొందరు ఉన్నారంటూ.. వారి పేర్లను ఆ లేఖలో ప్రస్తావించారట వీర్రాజు.ఆ లేఖ నిజంగా వీర్రాజు రాశారో లేదో తెలియదు. ఒకవేళ వీర్రాజే లేఖ రాసి వుంటే.. తన తప్పు లేదని చెప్పుకోవడానికి ఎప్పటిలా చంద్రబాబును వాడేసుకున్నారా అనేది మరికొందరి డౌట్. వాస్తవానికి ఏపీ బీజేపీలో ఏం జరుగుతుందో ఢిల్లీలోని పార్టీ పెద్దలకు తెలియంది కాదు. వాళ్లకు ఎక్కడి నుంచి సమాచారం అందాలో అక్కడి నుంచి అందుతోంది. ఇప్పుడు వీర్రాజు రాసినట్టుగా చెబుతున్న లేఖపై వాళ్లెలా స్పందిస్తారు? వీర్రాజు మాటలను విశ్వసిస్తారా? లేక తమ దగ్గర ఉన్న నివేదికను వీర్రాజు ముందు పెట్టి నిలదీస్తారా? ప్రస్తుతం జాతీయ రాజకీయాలు.. కొన్ని రాష్ట్రాల్లో జరగబోతున్న ఎన్నికలపై బిజీగా ఉన్న బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీలోని పార్టీ పరిస్థితిపై ఇంకా పూర్తిగా ఫోకస్ పెట్టినట్టు లేదు. ఆ సందర్భం.. సమయం చిక్కగానే ఢిల్లీ పెద్దలు ఎలా స్పందిస్తారో.. ఏం చేస్తారో చూడాలి.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాలంటీర్ల ప్రచారం
## ఈసీ కీ కనిపించడం లేదాటీడీపీ



గోనెగండ్ల మండల కేంద్రమైనా గోనెగండ్లలో మార్చి 6 సోమవారము వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేయడంలో వాలంటీర్లు దర్శనం ఇవ్వడం ఎన్నికల అధికారులకు కనిపించడం లేదా అని టీడీపీ మండల కమిటీ సభ్యులు చిన్నానేలాటూరు నాగన్న,మండల టీడీపీ యూత్ మండల అధ్యక్షులు రంగస్వామినాయుడు,సందీప్ నాయుడు,జయపాల్,గోవర్ధన్ నాయుడు ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాలంటీర్లను అడ్డం పెట్టుకొని గెలుద్దామని వైసీపీ వ్యూహ చేసినట్లు అర్థం అవుతుందని అన్నారు.కేవలం ప్రభుత్వ పథకాలు మాత్రమే ప్రజలకు చేరువ చేసేందుకే ప్రభుత్వ వేతనం చెల్లించి మరీ వాలంటీర్లను నియమించారని అలాంటిది ఒక రాజకీయ వైసీపీ పార్టీకి తోత్తుగా ఉపయోగించుకోడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ఎన్నికల ఆదేశాల మేరకు వాలెంటీర్లు ఏ రాజకీయ పార్టీకీ ప్రచారం చేయడం గాని,పాల్గొనడం కానీ చేయకూడదు అనే నిబంధన వున్నా అధికారుల అలసత్వం,వైసీపీ నాయకుల బరితెగింపు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.వాలంటీర్లు లేనిదే గెలవలేం అనే దుస్థితికీ వైసీపీ పార్టీ వచ్చిందని,వారు లేకుంటే మమ్మల్ని ఓటర్లు గుర్తుపట్టాలెరేమో అని నాయకులు భయపడుతున్నారని అన్నారు.గోనెగండ్ల మండలంలో ఏ వాలంటిర్లు వైసీపీ తరుపున ప్రచారం చేస్తే వారి ఫోటో తీసి ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు.ఏ వాలంటీర్ అయినా అధికార పక్షానికి తొత్తుగా ప్రచారం చేయాలి అనుకుంటే తమ వాలంటీర్ స్థానానికీ రాజీనామా సమర్పించి పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా ఎన్నికల అధికారి వైసీపీ ప్రచారంలో పాల్గొనే వాలంటీర్ల పై చర్యలు తీసుకోవాలని అలాగే,కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీరంపల్లి శ్రీను,పుట్టపాశం రమేష్ ఆచారి,ఈరన్న,పెద్దనెలాటూరు కప్ప సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తా...

**స్వతంత్ర అభ్యర్థి కమ్మూరు నాగరాజు**



కడప పట్టభద్రులారా ఆలోచించండి మన ఓటు మనకు అండ, మీ ఓటు స్వార్ధపరులకా, లేక మంచి చేసేవారికా అంటూ రాయలసీమ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కమ్మూరు నాగరాజు అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వైయస్సార్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య చదివి కష్టాల్లో పుట్టి పెరిగి పేదరికం అంటే ఏమిటో కల్లారా చూసిన వాడిని, వీలైనంత త్వరగా కుటుంబాలను పేదరికం నుంచి గట్టి ఎక్కించాలని తపన పడుతూ 25 సంవత్సరాలు ఎన్నో పెద్దపెద్ద ప్రముఖ కంపెనీలలో సేవలు అందించి అనుభవంతో సాంకేతికంగా యువతకు సవాలక్ష మార్గాలు చూపాలన్న కసితో మన సొంత జిల్లా అయిన అనంతపురాని కి వచ్చి స్థిరపడ్డానని తెలిపారు. అతి పెద్ద వ్యవస్థ రాజకీయ వ్యవస్థ కాబట్టి తాను రాయలసీమ పట్టభద్రులకు నిరుద్యోగ సమస్య ఉన్నందున అందుకు నన్ను ఎన్నుకొని శాసనమండలికి పంపితే సమాజానికి మంచి సందేశాన్ని అందించే వాడిని అన్నారు. రాయలసీమ పట్టభద్రుల నిరుద్యోగుల సమస్యల కొరకు శాసనమండలిలో పోరాడుతానని మాటిచ్చారు.మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో రాయలసీమ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కమ్మూరు నాగరాజు అను నాకు మీ మొదటి ప్రాధాన్యత అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని రాయలసీమ పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షులు దస్తగిరి, మానవ హక్కుల యెన్ జాకీర్ హుస్సేన్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బారావు, ఏపి వేప రాష్ట్ర కార్యదర్శి రేనాటి శ్రీనివాసులు, భారతీయ వాల్మిక సేన వసంత్, దళిత వేదిక జిల్లా కార్యదర్శి వెదురూరు బాబు, దళిత వేదిక వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

# వసంత పార్టీ మార్పుకేనా

విజయవాడ, మార్చి 4, విశాఖ పరిపాలన రాజధానిగా చేసుకొని.. త్వరలోనే ఇక్కడి నుంచే పాలన ప్రారంభిస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ విశాఖపట్నం వేదికగా ప్రారంభమైన గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు సాక్షిగా ప్రకటించారు. అయితే ఉమ్మడి కృష్ణాజిల్లా మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాత్రం మూడు రాజధానులనేది వైసీపీ విధానమైతే కావచ్చు కానీ తాను మాత్రం ఏకైక రాజధాని అమరావతికే మద్దతిస్తానని విస్పష్టంగా చెప్పేశారు.అదీ విశాఖ పరిపాలనా రాజధాని అని జగన్ ప్రకటించడానికి సరిగ్గా ఒకే ఒక్క రోజు ముందు అంటే వసంత కృష్ణ ప్రసాద్ ఈ విషయం చెప్పారు. ఆయనేం జగన్ విశాఖ పరిపాలనా రాజధాని అని ప్రకటిస్తారని తెలియక చెప్పిన మాట కాద. విశాఖ రాజధానిగా తాను త్వరలో పాలన ప్రారంభిస్తానని జగన్ గతంలో కూడా విస్పష్టంగా ప్రకటించారు. మూడు రాజధానులే తమ విధానమని గత మూడున్నరేళ్లుగా చెబుతూనే ఉన్నారు. అయినా వైసీపీ ఎమ్మెల్యే నిన్నగాక మొన్న తన మద్దతు అమరావతికేనని విస్పష్టంగా చెప్పారు. అది కూడా జగన్ మానస పుత్రిక లాంటి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన కవులూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన్ని గ్రామస్థులు అడ్డుకొని.. రాజధానిపై మీరు ఇలా సైలెంట్‌గా ఉంటే ఎలా? రాజధాని అమరావతిపై మీ అభిప్రాయం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధానిపై గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో భూముల రేట్లు పడిపోయాయని వారు ఎమ్మెల్యే ఎదుటే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఆందోళనతో ఆయన ఒక్కసారిగా ఉక్కిరి బిక్కిరి అయి.. అమరావతికే నా ఓటు అంటు క్లియర్ కట్‌గా వారికి స్పష్టం చేసినట్లు సమాచారం.వసంత ఇలా అమరావతికి మద్దతుగా మాట్లాడటంతో ఆయన తెలుగుదేశం గూటికి చేరే యోచనలో ఉన్నారన్న ప్రచారం ఒక్క సారిగా జోరందుకుంది. ఈ ప్రచారానికి బలం చేకూర్చేలా వసంత కృష్ణ ప్రసాద్ ఇలా అమరావతికే నా మద్దతు అంటే చెప్పారో లేదో.. అలా పార్టీలో వసంత కృష్ణ ప్రసాద్ ప్రత్యర్థి వర్గం, అంటే మంత్రి జోగి రమేష్ వర్గం వెంటనే రంగంలోకి దిగి విమర్శలు గుప్పించింది. సామాజిక మాధ్యమం వేదికగా ఈ విమర్శల పర్వం కొనసాగుతోంది. వీరికి దీటుగా వసంత వర్గం కూడా సామాజిక మాధ్యమంలో రిటార్డులు సంధిస్తోంది. ఒక విధంగా ఇరువురి వర్గాల మధ్యా సోషల్ మీడియా వేదికగా యుద్ధం జరుగుతోంది. వసంత వైసీపీతో బంధం తెంచుకుంటారన్న ప్రచారం జోరందుకోవడానికి ఆయన తండ్రి మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు వైసీపీపై ఇటీవల బహిరంగంగానే విమర్శలు గుప్పించడం, విజయవాడ ఎంపీ, తెలుగుదేశం నాయకుడు కేశినేని నానితో భేటీ కావడం కూడా కారణమేనని చెబుతున్నారు. ఇక వసంత కృష్ణ ప్రసాద్ కూడా పార్టీ లైన్ కు భిన్నంగా ఉయ్యూరు శ్రీనివాస్ కు మద్దతుగా మాట్లాడడాన్ని కూడా పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అదెప్పుడంటే.. కొద్ది రోజుల కిందట ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటూరులో చంద్రన్న కానుక కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మరణించారు.. దీంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ అంశంపై వైపీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్ తనకు చాలా కాలంగా

తెలుసునని.. మంచి వ్యక్తి అని.. తనకు స్నేహితుడు అంటూ మీడియా ముందుకు వచ్చి చెప్పడమే కాదు.. ఇలా జన్మభూమికి ఎంతో కొంత సేవ చేస్తున్న ఇలాంటి ఎన్నారైలపై కేసులు పెడితే.. భవిష్యత్తులో మరే ఎన్నారై జన్మభూమికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రారని అన్నారు. ఇది కూడా ఆయన వైసీపీ లైన్ కు భిన్నంగా వెళుతున్నారనడానికి తార్కానంగా పరిశీలకులు చెబుతున్నారు.ఇక ఇటీవలి కాలంలో వసంత కృష్ణ ప్రసాద్, పెడన ఎమ్మెల్యే, మంత్రి జోగి రమేష్ ల మధ్య ఆధిపత్య పోరు జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే వసంత కృష్ణ ప్రసాద్ సైకిల్ ఎక్కేస్తారన్న ప్రచారం జోరందుకుంది. అయితే వీరిద్దరి పంచాయతీ జగన్ వరకూ వెళ్లింది. దీంతో జగన్ వీరిద్దరినీ కూర్చో బెట్టి సమన్వయం కుదిర్చారు. మైలవరం టికెట్ వసంతకృష్ణ ప్రసాద్ కే అని స్పష్టం చేయడమే కాకుండా.. నియోజకవర్గాలలో జోక్యం వద్దని జోగి రమేష్ కు విస్పష్టంగా చేప్పారని అప్పట్లో పార్టీ శ్రేణులే చెప్పాయి. దీంతో ఇరువురి మధ్యా సమన్వయం కుదిరిందని అంతా అనుకుంటున్న సమయంలోనే రాజధాని విషయంలో వసంత కృష్ణ ప్రసాద్ ఇచ్చిన క్లారిటీ మళ్లీ ఆయన పార్టీ మార్పు చర్చను తెరమీదకు తెచ్చింది. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఎపిసోడ్ ను ప్రస్తావనకు తీసుకు వస్తున్నారు. ఆయన కూడా అమరావతి రైతుల న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్ర నెల్లూరులో ప్రవేశించిన సందర్భంగా వారిని కలిసి యోగక్షేమాలు తెలుసుకున్న తరువాతే జగన్ తో గ్యాప్ పెరిగిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు వసంత కృష్ణ ప్రసాద్ అమరావతికి మద్దతుగా మాట్లాడటంతో ఆయనకు ఇక పార్టీలో కొనసాగే అవకాశాలు మృగ్యమైనట్లేనని అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మరణం

నెల్లూరు కలకత్తా చెన్నై జాతీయ రహదారిపై కాగితాలపూరు క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా మనుబోలు మండలం పిడూరు గ్రామానికి చెందిన వెంకయ్య అనే 25 సంవత్సరాల వయసు కలిగిన యువకుడు మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు . మనుబోలు పోలీసులు సమాచారం మేరకు పిడూరు గ్రామానికి చెందిన వెంకయ్య కు తల్లిదండ్రులులేకపోవడంతో అతని సోదరుడుతో కలిసి నివసిస్తూ వరి కోత మిషన్ లో యాక్టింగ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు . అతని మోటార్ సైకిల్ లో పెట్రోల్ నింపుకునేందుకు కాగితాల పూర్ క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు కు మోటార్ సైకిల్ పై వెళుతుండగా క్రాస్ రోడ్ వద్ద గుంటూరు నుండి తిరుపతి వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఉంది దీంతో వెంకయ్య అక్కడికక్కడే మృతిచెందగా ఆయన మృతదేహాన్ని గూడూరుకు తరలించి మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## మెకానిక్ షెడ్ లో అగ్ని ప్రమాదం

మదనపల్లె అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం పుంగనూరు రోడ్డులోని దర్గా వద్ద ఉన్న మెకానిక్ షెడ్డులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సమయానికి చుట్టుపక్కల షెడ్ల వారి సహకారం, ఫైర్ ఆఫీసు వారి కృషితో మంటలు వ్యాపించకుండా అదుపు చేయడంతో ప్రాణ నష్టం జరగలేదు. నేటి మధ్యాహ్నం ఆ ప్రాంతంలో ఉన్న చెత్త కుప్పలకు మంటలు అంటుకున్నాయి. ఈ మంటలు విపరీతంగా వ్యాపించడంతో మెకానిక్ షెడ్లకు మంటలు వ్యాపించాయి. షెడ్లలో ఆయిల్, పెట్రోలు వంటివి సహజంగా ఉండటంతో మంటలను అదుపు చేయలేక పోయారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో ఐదు కార్లు, షెడ్లలోని సామాన్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.

## అన్నార్తులకోసం ఫుడ్ బ్యాంక్

మదనపల్లె ఏ ఒక్కరూ ఆకలితో పడుకోకూడదనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నమయ్య జిల్లా మదనపల్లె హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబుబకార్ తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ఆకలితో వచ్చిన వారు వెనుతిరగకుండా తాము ప్రతిరోజు ఇందులో ఆహారాన్ని నిల్వ చేస్తున్నామన్నారు. ప్రధానంగా వేడుకలు, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించే వారు ముందుకొచ్చి తమకు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల గురించి అవగాహన సదస్సు



నంద్యాల సోమవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి బియల్ ఓలకు. వీఆర్వో లకు. సచివాలయ అడ్మిన్ లకు అవగాహన సదస్సు కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. తాహశీల్దార్ శ్రీనివాసులు. డిప్యూటీ తహసీల్దార్ రామనాథ్ రెడ్డి నిర్వహించారు. వీరు మాట్లాడుతూ నంద్యాల పరిధిలో 13500 పట్టభద్రుల ఓటర్లు. మరియు 1690 దాక టీచర్స్ ఓటర్సు ఉన్నారని తెలిపారు. ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్ లు అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని కోరారు. ప్రతి ఓటరు ఓటు వేసే విధంగా బిఎల్ఓలు అవగాహన కల్పించాలని నూటికి నూరు శాతం ఓట్లు పోల్ అవే విధంగా చూసుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోవైస్ ఎంపిపి సుమాంజలి

అరకులోయ అరకులోయ మండలంలోని సుంకర మెట్ట పంచాయతీ పరిధిలో ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సిపి బలపరిచిన సితం రాజు సుధాకర్ గెలిపించాలని పట్ట భద్రుల తో పార్టీ శ్రేణులు కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు సితం రాజు సుధాకర్ ను మొదటి ప్రాధ్యాన ఓటు వేసి గెలిపించాలని మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు కొర్రా సూమంజలి మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి మాజీ సర్పంచ్ గోల్లోరి ప్రసాద్ కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు

## శ్రీవారి సేవలో నూతన దంపతులు మంచు మనోజ్, భూమా నాగమౌనికా రెడ్డి..



తిరుమల తిరుమల శ్రీవారిని నూతన వధూవరులు మంచు మనోజ్, భూమా నాగ మౌనిక రెడ్డిలు దర్శించుకున్నారు.. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో మనోజ్ దంపతులతో మంచు లక్ష్మీ దంపతులు కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మంచు మనోజ్ మీడియాతో మాట్లాడుతూ...మౌనిక తో వివాహం అనంతరం తిరుమలకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. జీవితంలో ఎందులోనైనా ఓడిపోవచ్చు కానీ ప్రేమలో కాదు.. నేడు మా ప్రేమ గెలిచిందన్నారు.. మా నాన్నగారి ఆశీస్సులు., అక్క సపోర్ట్., అత్తమామల ఆశీస్సులు మాపై ఉన్నంత వరకు ఎవరు ఏమి చేయలేరని తెలిపారు.. వరుసగా షూటింగ్లు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు.. రాజకీయాల్లో వచ్చే ఆలోచన నాకు లేదని, ప్రజలకు సేవ చేయాలనీ మాత్రమే ఉందని అన్నారు.. మౌనిక చేయాలనీ అనుకుంటే తనకి నా సపోర్ట్ ఉంటుందని స్పష్టం చేసారు.. మున్ముందు ఇద్దరం కలసి మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలి అనుకుంటున్నామన్నారు.. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని అంటారని, అలా నా జీవితంలోకి మౌనిక రెడ్డి వచ్చిందన్నారు.. గత నాలుగేళు ్లగా వేరే లోకంలో ఉన్న నన్ను మళ్లి తిరిగి తీసుకొచ్చిందని తెలిపారు.. ఒకరికి ఒకరు తోడు ఉండాలని కోరుకున్నామన్నారు.. అందుకే శివుని ఆజ్ఞతోనే అన్ని జరిగాయని అనుకుంటున్నానని, బాబు నేను మౌనిక రెడ్డిలు నూతన జీవితంలోకి అడుగుపెట్టామన్నారు.. కలిసి వచ్చే కాలం వస్తే నడిచి వచ్చే కొడుకు పుడతాడు..అది ఇదేనేమో అంటూ తన ఆనందాన్ని వ్యక్త పరిచారు..



## గతంలో లాగా అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి భూ పంపిణీ చేయాలి-సిపిఐ డిమాండ్

**ఇప్పటివరకు గుర్తించిన ప్రభుత్వ భూములను అర్హుల జాబితాను బహిరంగం చేయాలి- సీపీఐ**

బద్వేలు గతంలో నిర్వహించిన విధంగా అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి నిజమైన అర్హులకు భూ పంపిణీ చేయాలని అలాగే ఇప్పటివరకు గుర్తించిన ప్రభుత్వ భూముల వివరాలను మరియు అర్హుల జాబితాను బహిరంగపరచాలని సోమవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ దామోదర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు మాట్లాడుతూ, గతంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏడు దపాలుగా అన్ని పార్టీల నాయకులతో కూడిన అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి అందులో అర్హుల జాబితాను గుర్తించిన భూముల వివరాలను అందరి ముందు ప్రవేశపెట్టి అనర్హులను తొలగించి కేవలం బడుగు బలహీన వర్గాలకు చెందిన భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేసేవారని కానీ నేడు రాజన్న పాలన చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఆయన ఆచరించిన విధానాలను తుంగలో తొక్కి అడ్డదారిన తమ అనునాయులకు తమ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ భూమిని అసైన్మెంట్ కమిటీ పేరుతో ఎలాంటి సమావేశం నిర్వహించకుండా అప్పజెప్పేందుకు నేటి వైసీపీ జగన్ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు. గత 10 సంవత్సరాలు పైబడి రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించిన పేదలు 8వ భూ పంపిణీలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశించారని కానీ నేటి ప్రభుత్వ వైఖరి వలన నిజమైన పేదలంతా నిరాశకు గురయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసైన్మెంట్ కమిటీ సమావేశం జరపకుండా భూ పంపిణీ చేయడం అంటే దొడ్డి దారిన వైసిపి పార్టీ కార్యకర్తలకు భూ పంపిణీ చేయడమేనని వారు ఘాటుగా విమర్శించారు. అధికారులైనా ఈ సందర్భంగా తమ వృత్తి పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించి నిజమైన లబ్ధిదారులను న్యాయం చేకూరేలా వ్యవహరించాలని వారు కోరారు. అలాగే ఇప్పటివరకు భూ పంపిణీకై గుర్తించిన ప్రభుత్వ భూముల వివరాలు మరియు లబ్ధిదారుల వివరములతో కూడిన పూర్తి సమాచారాన్ని శ్వేత పత్రం విడుదల చేయాలని, అలాగే గతంలో లాగా అన్ని రాజకీయ పార్టీల ప్రజాసంఘాలతో కూడిన అసైన్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య , కార్యవర్గ సభ్యులు జి ఎల్ నరసింహులు, బాబు నాయకులు కే. సుబ్బరాయుడు, బి. చంద్ర,బన్నీ తదితరులు పాల్గొన్నారు.


# మధ్యతరగతి వారికి అద్భుత అవకాశం

**గోపవరంలో జగనన్న స్మార్ట్ టౌన్షిప్**
**30.42 ఎకరాల విస్తీర్ణంలో అన్ని సదుపాయాలతో లేఅవుట్**
**60 అడుగుల మెయిన్ రోడ్డు**
**40 అడుగుల అంతర్గత రోడ్లు**
**ఆడ చైర్మన్ సింగ సాని గురు మోహన్**

బద్వేలు  మధ్యతరగతి వారికి ప్రభుత్వం అద్భుత అవకాశం ఇచ్చినట్లు ఆడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ తెలిపారు. బద్వేలు నియోజకవర్గంలోని పట్టణంలో అంతర భాగమైన గోపవరం మండలంలో చేపడుతున్న జగనన్న స్మార్ట్ టౌన్షిప్ బద్వేల్ ప్రాంతానికి కలికితిరాయిగా మిగులుతుందని ఆయన తెలిపారు. అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ లేఔట్లకు మధ్యతరగతి వారు ఎవరైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెంచరీ ప్లే వుడ్ సమీపంలో జాతీయ రహదారి కి 100 మీటర్ల దూరంలోనే ఈ లేఔట్ ఉండడం అత్యంత విశేషమని గురు మోహన్ తెలిపారు. రాజధానికి వెళ్లే మార్గం కావడంతో ఇక్కడ భూముల ధరలు పెరిగినప్పటికీ కనీస ధరలకే ఫ్లాట్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో మౌలిక వసతుల కల్పనకే 15 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ఎంతోమంది సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నట్లు ఆయన తెలిపారు. వారి కల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ టౌన్ షిప్ ను అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. అర్హత ఉన్నవారుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కడప ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు రాయచోటిలో జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ఏర్పాటు చేయగా స్థలాలన్నీ హాటు కేకుల అమ్ముడు అయినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో గోపవరం మండలం రెండవది కాగా వైయస్సార్ జిల్లాలో ఇది మొదటిదని తెలిపారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని గుర్తించి పబ్లిక్ హెల్త్ శాఖకు అప్పగించారు టెండర్లు పూర్తయిన తర్వాత పనులు ప్రారంభమవుతాయి. త్వరలో రాజంపేట పులివెందుల రైల్వే కోడూర్ పొద్దుటూరు జమ్మలమడుగు కడప నియోజకవర్గాల్లో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.. ఇప్పుడు బద్వేలు నియోజకవవర్గం గోపవరంమండలం గోపవరం గ్రామ రెవెన్యూ పొలమునందు సర్వే నెంబర్ 1755/1 2 3 4 5 6 1756/1 నుంచి 1756/5 వరకు 1759/ ఐదు వరకు 1759/1 నుంచి 1760/ 1 2 3 4 5 6 7 వరకు గల 30:42 ఎకరాల విస్తీర్ణంలో జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ఏర్పాటు చేస్తున్నారు ప్రభుత్వం ప్రతిపాదించిన తక్కువ ధరతో సొంత ఫ్లాట్లు పొందేందుకు అవకాశం కల్పించారు. ఈ లేఔట్ కు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా హెల్త్ డిపార్ట్మెంట్ ఉంటుంది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ తో ఇది ఆమోదింపబడిందిఅర్హతలుఒక కుటుంబానికి ఒక ప్లాట్ మాత్రమే ఇస్తారు. సంవత్సరాల ఆదాయం 18 లక్షలు లోపు ఉండాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన మార్గదర్శకాలను అనుసరించి దరఖాస్తుదారులు 18 సంవత్సరాలు నిండి ఉండాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పనిసరిగా నివాసులై ఉండాలి. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు చిరునామా చెల్లుబాటులో ఉండాలి.నగదు చెల్లింపు ప్రక్రియఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్లైన్ ద్వారా వెబ్సైట్ నందు సరైన వివరాలు నమోదు చేసి ప్లాట్ కేటగిరి మొత్తం విలువలో 10 శాతం డిపాజిట్ గా చెల్లించాలి. నమోదు ప్రక్రియ తర్వాత కంప్యూటర్ ద్వారా పారదర్శకంగా  లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయిస్తారు. కేటాయింపు జరగని వారికి డిపాజిట్లు నెలలోపు ఎటువంటి వడ్డీ లేకుండా వెనక్కిస్తారు. దరఖాస్తుదారునికి ప్లాట్ కేటాయించిన తర్వాత అతను నిర్ణీత సమయంలో అగ్రిమెంట్ చేసుకోకపోతే ప్రాథమిక డిపాజిట్ జమ చేసుకుంటారు. ఆ ప్లాట్ ను రద్దుచేసి అర్హత కలిగినవారికి కేటాయిస్తారు. 10 శాతం విలువ చెల్లించి ప్లాట్ కేటాయించబడిన వారు అగ్రిమెంట్ చేసుకున్న తేదీ నుంచి ఒక నెలలోపు ప్లాట్ అమ్మకము విలువలో 50 శాతం చెల్లించవలసి ఉంటుంది. ఆ తరువాత ఆరు మాసాలకు మరో 30 శాతం, సంవత్సరంలోపు మిగిలిన 30% చెల్లించాలి. దీంతో మొత్తం విలువ చెల్లించినట్లు అవుతుంది. అగ్రిమెంట్ చేసుకున్న తేదీ నుంచి నెలలోపే ప్లాట్ మొత్తం అమ్మకం విలువ 100% చెల్లిస్తే ఐదు శాతం తగ్గింపు ఇస్తారు. దరఖాస్తుదారులు ఆలస్యంగా చెల్లింపులు చేస్తేప్రతి స్టేజీలోనూ 0.5 శాతం ఒక నెలకు సామాన్య వడ్డీ వసూలు చేస్తారని గురు మోహన్ తెలిపారు.ప్లాట్ ధరలు మూడు దశల్లో ఇలా ఉన్నాయి రూ 8.25 లక్షలు, రూ 11 లక్షలు, రూ 13.2 లక్షలు ఉన్నాయి.

# జాబ్ లెస్ క్యాలెండర్ తో యువతను మోసగించిన జగన్

**--- ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలి**



ఎమ్మిగనూరు  అధికారంలోకి రాగానే మొట్టమొదట ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని టిడిపి నేతలు తెలిపారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు  కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి×గారి ఆదేశాల మేరకు వారు సోమవారం టిడిపి నేతలతో కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాలరెడ్డిని గెలిపించాలని ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ 13,14 వార్డులలో మరియు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు విద్యాసంస్థలలో పట్టభద్రులను, ఉద్యోగులను కలుసుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి "జాబ్ లెస్ క్యాలెండర్" విడుదల చేసి నిరుద్యోగ యువతను మోసం చేశారని ఆరోపించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు అవుతున్నా ఒక్క డీఎస్సీ జరపలేదని మండిపడ్డారు. నారా చంద్రబాబు నాయుడు తన హయంలో.. రెండు డీఎస్సీలు జరిపి 17,591 ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ మోసపూరిత విధానాల కారణంగా గత మూడేళ్లలో వందలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశ, నిస్పృహలకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన చెందారు. చంద్రన్న పాలనలో... 10 లక్షల కు పైగా ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇచ్చిన ఘనత  తెలుగుదేశం పార్టీదన్నారు. మార్చి 13న జరుగు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఎన్నికల్లో.. తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి మొదట ప్రాధాన్యత (1) ఓటు వేసి గెలిపించి నిరుద్యోగ యువత గొంతును శాసన మండలి లో వినిపించే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బనవాసి ఆదినారాయణ రెడ్డి,కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, అడ్వకేట్ కె.టి. మల్లికార్జున, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం.డి. జబ్బార్, మాదిరే పీర్ బాషా,గో రా బాషా, మహబూబ్ బాషా, ఆఫ్గన్ వలి భాష, జహంగీర్, బంగారు షాప్ యూసుఫ్ ,16 వ వార్డు టిడిపి నాయకులు బెస్త హనుమంతు, పట్టభద్రుడు సందెపోగు రామన్న తదితరులు పాల్గొన్నారు.

# వలసలకు వెళ్లిన వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి**

కౌతాళం గ్రామాలలో వలసకు వెళ్ళిన వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు, డబ్బులు, బ్యాంకుల్లో లేదా మీ కుటుంబ సభ్యుల దగ్గర భద్రంగా దాచుకోవాలని ప్రజలకు  పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ నెల ఒకటవ తేదీన బధినేహాల్ గ్రామానికి చెందిన ఫిర్యాది శేఖమ్మ ఇంట్లో మధ్యాహ్నం తోటకి వెళ్లిన తర్వాత ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం జరిగిందని  ఇచ్చిన ఫిర్యాది మేరకు,  దర్యాప్తు చేసి దొంగలించిన బాధినేహాల్ గ్రామానికి చెందిన ఏరిగేరి రామాదాస్ ని సోమవారం  పోలీస్ సిబ్బంది వీరేష్, మధు, శ్రీరాములు లతో ముద్దాయి ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు 45 తులాల వెండి మరియు 2 తులాల బంగారు ఆభరణాలను మరియు పదివేల రూపాయల డబ్బులను స్వాదీనం చేసుకుని రిమాండ్ కి తరలిస్తమని తెలిపారు. పోలీస్ సిబ్బంది కి కుటుంబ సభ్యులు అభినందలు తెలిపారు.



# క్రియాశీలక సభ్యత్వం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: రాహుల్ సాగర్

ఎమ్మిగనూరు మార్చి 6 సోమవారం  రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ చేపట్టిన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గం విజయవంతం అయిన సందర్భంగా సోమవారం రోజున తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో జనసేన పార్టీ నాయకులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ నిన్నటితో ముగిసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్ పనితీరు అభినందనీయం అని కొని ఆదారు వాలంటీర్ కి తోడుగా జనసైనికులు మెగా అభిమానులు నియోజకవర్గ ప్రజలు ఎంతో సహకరించారని వీరి సహకారం వల్ల ఎమ్మిగనూర్ నియోజకవర్గం నందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయవంతం అయిందని తెలియజేశారు జనసేన పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమం చేపట్టిన అందరూ కలుసుగట్టిగా పని చేసి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు

# యువత ఓటుతో బుద్ధి చెప్పాలి

**టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య**


కౌతాళము అరాచక పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయనీ జగన్.. శాసనమండలి రద్దు కోసం గవర్నర్కు లేఖ పంపిన జగన్ రెడ్డి కు శాసనమండలి ఓటు అడిగే హక్కు లేదని  ప్రతి యువత ప్రధాన ఉపాధ్యాయులు ఓటుతో వైసిపి ప్రభుత్వం కు బుద్ధి చెప్పాలని మంత్రాలయం టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య , సురేష్ నాయుడు, పేర్కొన్నారు. సోమవారం  కౌతాళం మరియు  రాజనగర్, లక్షుమమ్మవ్వ గుడి గ్రామాలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మేము అధికారంలోకి వచ్చాక ప్రతి జనవరి కి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మరియు, భోగస్ ఓటరు తయారు చేసి గెలువలని వారంలో సిపిఎస్ రద్దు చేస్తారని దొంగ హామీలు ఇచ్చి, నిరుద్యోగ యువతను నట్టెట్ట ముంచి  మాట తప్పి ఇప్పుడు పట్టభద్రుల ఓటు అడగడానికి నీకు కనీసం సిగ్గుందా అని ప్రశ్నించారు... అందుకోసమే చదువుకున్న వ్యక్తులుగా పట్టభద్రులందరూ మరియు ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ బలపరిస్తున్న అభ్యర్థి గౌరవనీయులు  భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలిలో నిరుద్యోగుల సమస్యలపై గళం ఇప్పుతారు అని మార్పు ఇక్కడినుంచి మొదలవుతుందని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సురేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రామలింగన్నా సిద్దప్ప హాల్వి , నీలకంఠ రెడ్డి, ముకాన్న, మల రమేష్ కృష్ణ, అమ్ము వాలీ, బోయ తాయన్న, జిల్లా మైనారిటీ కార్యదర్శి రహీమాన్, గొట్టయ్య, లక్కే గోవిందు, నాభి, నాగరాజు కురువ నాగేష్, లింగెష్, ఋషి తెలుగు యువత నియోజకవర్గ నాయకుడు సతీష్ నాయుడు చూడి రోహిత్,బద్రి , యువసేన సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు..

# స్టార్ కిడ్ రెడ్ హాట్ అందం వైరల్



బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ నట వారసురాలు సారా అలీ ఖాన్ హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే వరుసగా సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఈ అమ్ముడు బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ గా దూసుకు పోతుంది. సారా అలీ ఖాన్ స్టార్ కిడ్ అయినా కూడా అందాల ఆరబోత విషయంలో ఇతర హీరోయిన్స్ కు ఏమాత్రం తగ్గడం లేదు.అప్పుడప్పుడు ఇతర హీరోయిన్స్ తో పోల్చితే ఇంకాస్త ఎక్కువగానే ఈ అమ్మడు అందాల ఆరబోత చేస్తుంది. హీరోయిన్ గా బిగ్ కమర్షియల్ సక్సెస్ లు పడకున్నా కూడా అందాల

ఆరబోత కారణంగా మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల విందు చేసి ప్రతి ఒక్కరిని సర్ ప్రైజ్ చేసింది.రెడ్ డ్రెస్ లో కాస్త బెండ్ అయ్యి క్లీ వేజ్ షో చేస్తూ థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ అలరించిన సారా అలీ ఖాన్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. హీరోయిన్ గా ఈ అమ్మడి యొక్క స్కిన్ షో ను ప్రేక్షకులు ఎప్పుడు కూడా ఎంజాయ్ చేస్తూనే ఉంటారు. అలాగే సారా అలీ ఖాన్ యొక్క అందాల ఆరబోత మరోసారి వైరల్ అయ్యింది.ఈ అమ్మడి యొక్క హాట్ ఫొటోలు ఎప్పుడు కూడా కన్నుల విందు చేస్తాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా రెడ్ హాట్ అందాలతో అలరిస్తూ ఉంది. అందాల ముద్దుగుమ్మ సారా అలీ ఖాన్ యొక్క రెడ్ హాట్ ఫొటోలు చూసిన సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడు ఈ అమ్మడు తెలుగు లో లేదా ఇతర సౌత్ భాషల్లో నటిస్తుందా అని ఎదురు చూస్తున్నట్లు కామెంట్స్ చేస్తున్నారు.






# మన హీరోలు వద్దన్నారు.. సూర్య కళ్లకద్దుకున్నాడు!

ఒకప్పుడు ఒక్కో భాషకు వేర్వేరుగా మార్కెట్లో ఉండేవి కానీ ఇప్పుడు సినీ పరిశ్రమలో ఆసక్తికరమైన కాంబినేషన్లో సెట్ అవుతున్నాయి. తమిళ దర్శకులతో తెలుగు హీరోలు నటిస్తున్న దాఖలాలు అలాగే తమిళ హీరోలతో తెలుగు దర్శకులు సినిమాలు చేస్తున్న దాఖలాలు ఎక్కువయ్యాయి. మరీ ముఖ్యంగా



తెలుగు హీరోలు తమిళ దర్శకులతో చేసిన కౌంట్ కంటే తమిళ హీరోలు తెలుగు దర్శకులతో చేస్తున్న సినిమాల్లో ఎక్కువగా ఉన్నాయి.మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే తెలుగు స్టార్ హీరోలు వద్దు అనుకున్న కథలను తమిళ స్టార్ హీరోలు కళ్ళకి అద్దుకుని మరి సినిమాలు చేస్తున్నారట. అలాగే ఆ సినిమాలో కూడా బంపర్ హిట్లుగా నిలుస్తున్నాయి. కలెక్షన్లు వర్షం కురిపిస్తున్నాయి.తాజాగా అలాంటి వ్యవహారం మరొకటి జర మీదకు వచ్చింది నిజానికి వంశీ పైడిపల్లి సిద్ధం చేసుకున్న వారసు కథ ముందుగా మహేష్ బాబు దగ్గరికి వెళ్ళింది. తర్వాత రామ్ చరణ్ దగ్గరికి వెళ్లింది. కానీ వారు ఈ సినిమా వర్కౌట్ అవ్వదు అనుకుని పక్కన పెట్టారు.అదే సినిమా తమిళ సూపర్ స్టార్ విజయ్ దగ్గరికి వెళ్తే ఆయన కళ్ళకు అందుకున్న సినిమా చేయడమే గాక తమిళంలో సూపర్ హిట్ అందుకున్నాడు. తెలుగులో దాన్ని ఎలాగో ట్రోల్ చేశారు అనుకోండి. అది వేరే విషయం అలాగే ధనుష్ హీరోగా నటించిన చూపించలేదు కానీ ధనుష్ దగ్గరికి వెళ్ళగానే అది తెలుగు తమిళ భాషల్లో సూపర్ హిట్ గా నిలిచింది.ఇప్పుడు హను రాఘవపూడి విషయంలో కూడా ఇలాగే జరిగిందని తెలుస్తోంది. వాస్తవానికి ఆయన నానితో కానీ రామ్ చరణ్ తో కానీ తర్వాతి సినిమా చేసేఅవకాశాలు ఉన్నాయని అంటున్నారు.అయితే వీరిద్దరూ కూడా ఆయన సినిమా ఒప్పుకోలేదని చివరికి ఆయన తమిళ హీరో సూర్యని అప్రోచ్ అయితే దానికి వెంటనే ఒప్పుకున్నట్లుగా తెలుస్తోంది హనుమ రాఘవపూడి తో కృష్ణ గాడి వీర ప్రేమ గాథ చేసిన మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాకి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తోంది.

# బ్రెస్ట్ క్యాన్సర్‌తో తల్లి పోరాటం.. స్వదేశంలోనే ఉండిపోయిన కెప్టెన్.. వన్డే సిరీస్‌కు కూడా!



టీమిండియాతో నాలుగో టెస్టుకూ ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు.అతడి స్థానంలో స్టీవ్ స్మిత్ కంగారూ జట్టు సారథిగా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా ధ్రువీకరించింది. కాగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023 సిరీస్‌లో భాగంగా తొలి రెండు టెస్టులు ఆడిన కమిన్స్ మూడో మ్యాచ్‌కు ముందుకు స్వదేశానికి తిరిగి వెళ్లిన విషయం తెలిసిందే.తన తల్లి మరియా అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆమె బాగోగులు చూసుకునేందుకు ఆస్ట్రేలియాకు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన స్మిత్.. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియాకు తొలి విజయం అందించాడు. అంతేగాక టీమిండియాపై ఇండోర్ మ్యాచ్‌లో విజయంతో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుంది.బ్రెస్ట్ క్యాన్సర్‌తో తల్లి పోరాటంఇదిలా ఉంటే.. కమిన్స్ ఆఖరిదైన అహ్మదాబాద్ టెస్టుకు అందుబాటులోకి వస్తాడనే అభిప్రాయాలు వ్యక్తం కాగా.. క్రికెట్ ఆస్ట్రేలియా ఆ అవకాశం లేదని పేర్కొంది. 'ప్యాట్ కమిన్స్ తల్లి మరియా బ్రెస్ట్ క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. ఆమె బాగోగులు చూసుకునేందుకు కమిన్స్ సిడ్నీలోనే ఉండిపోయాడు. ఢిల్లీ టెస్టు తర్వాత స్వదేశానికి వచ్చిన అతడు నాలుగో టెస్టుకు కూడా దూరమయ్యాడు" అని తెలిపింది.అంతేకాదు.. ఈ స్టార్ పేసర్ వన్డే సిరీస్‌కు కూడా అందుబాటులో ఉండే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని పేర్కొంది. ఇక కీలక బౌలర్‌జై రిచర్డ్సన్ టీమిండియాతో వన్డే సిరీస్‌కు దూరం కాగా..అతడి స్థానంలో నాథన్ ఇల్లిస్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది. ఇదిలా ఉంటే మార్చి 9 నుంచి అహ్మదాబాద్‌లో టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య నిర్ణయాత్మక నాలుగో టెస్టు ఆరంభం కానుంది. మార్చి 17, 19, 22 తేదీల్లో వన్డే సిరీస్ జరుగనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190